# సినిమా ప్రేక్షక సంఘం

ఇంటి దగ్గర పెద్దలు చెప్పిన చిల్లర పనులు పూర్తిచేసుకొని పార్కుకు చేరేటప్పటికి నాలుగున్నరైంది మా మిత్రులు అప్పటికే పార్కులో మామిడి చెట్టు నీడను చేరి బాతాఖానీ కొడుతున్నారు. వాళ్ళ మధ్యను కూర్చుని వేణు చేతులు త్రిప్పుతూ మహా ఉద్రేకంగా మాట్లాడుతున్నాడు. రాజు, మూర్తి శ్రద్ధగా వింటున్నారు. రామకృష్ణ, రెడ్డి, చెట్టుకి జార్లపడి కూర్చున్నారు.

నన్ను చూడగానే రామకృష్ణ "హలో బ్రదర్, ఇండియన్ పన్క్చు అలిటి అంటే నీదే! తెనాలి - గుంటూరు రైళ్ళలాగా యెన్నడూ టైముకి రావుకదా!" అన్నాడు.

"నీకేం! చెబుతావు. ఇంటిదగ్గర వాళ్లు నన్ను వూరికే కూర్చోనివ్వరు. యేదో ఒక పని చెబుతూ నేవుంటారు. కొకపోయినా యింటల్లోనే అంత మునిగిపోయే రాచ కార్యా లేమీ లేవుగా!" అన్నాను.

"ఇన్నల్లు. లేకపోవట మేమిటి! ఈవాళ చాల ముఖ్యమైన విషయాన్ని గురించి ఆలోచిస్తున్నాం. ఇందాకటినుంచీ నీ కోసమే యెదురుచూస్తున్నాం."

"యేమిటా ముఖ్యవిషయం?"

"ఈదేశంలో మనంకూడా వున్నాం! అని ఋజువు చేయదల్చుకున్నాం" అన్నాడు వేణు.

"మంచిదే! దానికెందుకూ ఋజువు? మనం ఈ దేశంలో లేమనటానికి ఋజువు కావాలిగాని!" అన్నాను.

"అదికాదు బ్రదర్! ప్రతివాళ్ళు యేవేవో సంఘాలనీ, పార్టీలనీ కంపెనీలనీ పెట్టుకొని తారాజువ్వల్లాగ పైకి లేచిపోతున్నారు. మనలాంటి బుదిమంతులు మాత్రం యిలా అడుగున పడిపోతున్నారు. ఔనంటావా కాదంటావా?"

"తప్పకుండా ఔననే అంటాను."

"మన సుబ్బారాయుణ్ణి చూడూ. నిన్న మొన్నటిదాకా మనతోటే చప్పగా కూలబడే వున్నాడా? ఇప్పుడమాంతం పంచాయితీ యెలక్షన్లలో నిలబడ్డాడు. ఇప్పుడు మనతో మాట్లాడమన్నా మాట్లాడడు."

"నువ్వు చెప్పింది అక్షరాలా నిజం. అయితే మనంకూడా ఒక పార్టీని యేర్పాటు చేసుకుందాం. దానికి ఆస్టే మూలధనం కాని, అనుభవం కాని అక్కర్లేదు" అన్నాను.

"నువ్వు చెప్పింది బాగానే వుందికానీ అటువంటి రాచకీయ పార్టీలకి యిప్పుడేమంత తొందరలేదు. అటువంటివి ఎన్నికల ముందు మాత్రమే అవసరం. దానికోసం యిప్పటినుంచీ తాపత్రయ పడటం యెందుకు? మే మనుకునేది అదికాదు." అన్నాడు రెడ్డి.

"అయినా రాచకీయాలు మనకంటె కొద్దిగా పెద్దవాళ్ళకి వదిలేద్దాం. అసలు సంగతి విను" అన్నాడు వేణు.

"ఇన్నల్లు. మనకంటె పెద్దవాళ్ళెవరు?" అన్నాడు రాజు.

"పెద్దవాళ్ళంటే బుద్ధిలో పెద్దవాళ్ళని కాదు. మనకంటె యెక్కువ తీరుబాటు వున్నవాళ్ళు—అనగా మనమాత్రంకూడా పనిలేని వాళ్ళని అర్థం" అన్నాడు వేణు.

"అయితే యేదేనా ఒక కంపెనీ పెట్టదల్చుకున్నారా?"

## జె. పరబ్రహ్మం

"నో. నో. కంపెనీకి మూలధనం యెక్కడినుంచి వస్తుంది? మన చేతిలోపడ్డ డబ్బు హారతికర్పూరంలాగ కరిగిపోతుందని ప్రతివారికీ తెలుసు. అటువంటి తెలివితక్కువ పని కాదు మేము చేయదల్చుకున్నది." అన్నాడు రామకృష్ణ.

"అయితే యేమి చేయదల్చుకున్నారు?"

"ఈ వూళ్ళో నూటికో డబ్భైమంది పైచిలుకు సినిమా ప్రేక్షకులుంటారు. అటువంటి వారి హక్కుల్ని కాపాడే నిమిత్తం సినిమా ప్రేక్షకసంఘాన్ని ఒకదాన్ని యేర్పాటుచేసి తద్వారా దేశసేవ చేయదల్చుకున్నాం." అన్నాడు వేణు.

"భేష్! మెఱుపులాగ వుంది యీ ఆలోచన. అయితే మన వూళ్ళో వున్న సినిమా ప్రేక్షకుల్నందర్నీ ఒకచోట చేర్చటం, ఒక సంఘాన్ని యేర్పాటు చేయటం ఎప్పుడూ యెల్లాగ?" అన్నాను.

"నువ్వు వట్టి వెఱ్ఱివాడివి. మనం ప్రేక్షకులం కాదా యేమిటి? యింకా యెవరు కావాలి? మనమందరం యిప్పుడు యిక్కడ వున్నాం. కాబట్టి యిప్పుడే యిక్కడే ఒక సంఘాన్ని యేర్పాటు చేసేసుకుందాం" అన్నాడు వేణు

"శుభస్య శీఘ్రం" అన్నారు మిగతా వాళ్ళు.

ప్రస్తుతం మేము ఆరుగురం వున్నాం. ఈ ఆగ్గురితోనూ సంఘాన్ని ప్రారంభించవచ్చును సినిమా ప్రేక్షక సంఘం మా వూళ్ళో ఒక్కనిముషంలో యేర్పాటైపోయింది.

సంఘానికి ఒక అధ్యక్షుణ్ణి యెన్నుకోవాలి. మా ఆగ్గురిలోంచి ఎవరిని అధ్యక్షుడిగా యెన్నుకోవాలో అంత తేలికగా తెలియలేదు. ఎవరికివారే అధ్యక్షుడు కావాలని ఆశపడుతున్నారు. కాని యెవరి పేరు వారే ప్రతిపాదించుకోవటానికి మొహమాటంగా వుంది రెండవవారెవరైనా ప్రతిపాదిస్తే వెంటనే అంగీకరించటానికి అందరమూ సిద్ధంగా వున్నాం. సమావేశంలో స్తబ్ధత యేర్పడింది.

మా అందరిలోకీ వేణు కొంచెము చురుకైనవాడని నా నమ్మకం. వాడికి విపరీతమైన ఓపికకూడా వుంది. మెట్రిక్యులేషన్ పరీక్షలకు యిప్పటికి డజనుసార్లు కూర్చున్నాడు. మాలో చాలమందికి మెట్రిక్యులేషన్ పరీక్షలకు కూర్చునే సాహసంకూడా లేకపోయింది. కాబట్టే చదువులోకూడా మా అందరికంటె అతనిదే పైచెయ్యి. అందుచేత నేను వేణుపేరు ప్రతిపాదించేను.

వెంటనే అభ్యంతరాలువచ్చేయి - వేణు మళ్లీ మెట్రిక్ కికట్టే ప్రయత్నంలో వున్నాడని అందుచేత అధ్యక్షభారాన్ని సక్రమంగా నిర్వహించలేకపోవచ్చుననీ.

వేణుమాత్రం మెట్రిక్ పరీక్ష అనేది ఆస్టే పెద్దవిషయంకాదని, అందువల్ల తాను అధ్యక్షుడుగా వుండటానికేమాత్రం అభ్యంతరం లేదన్నాడు. వచ్చిన అభ్యంతరాలన్నీ అణిగిపోయేయి. చివరకు ఈ ప్రతిపాదనను అందరూ అంగీకరించారు

గట్టిగా అభ్యంతరం చెప్పిన రాజుని ఉపాధ్యక్షుడిగా యెన్నుకున్నాం. కొంత తర్జనభర్జన అయిన తర్వాత రెడ్డిని కార్యదర్శిగాను, రామకృష్ణని కోశాధికారిగాను, నన్ను సహాయ కోశాధికారిగాను నియమించుకున్నాం (—లేదా యెన్నుకున్నాము.)



“భేష్ బాగానేవుంది. మిమ్మల్ని అభ్యంతరపెట్టే వాళ్లెరు?
ప్రతిచిత్రం తప్పకుండా మీరు చూడవచ్చు. తలకు 0-1-0 మాత్రమే టిక్కెట్లు.”

తర్వాత అధ్యక్షుడు వేణు ఒక చిన్న ఉపన్యాసం యిచ్చేడు. తనను అధ్యక్షుడిగా యెన్నుకున్నందుకు కృతజ్ఞత తెలియచేస్తూ, సినిమా ప్రేక్షకసంఘంవంటి మహత్తరమైన సంస్థయొక్క అధ్యక్షస్థానం బాధ్యతలతో కూడినదనీ, దానిని సక్రమంగా తాను నెరవేర్చాలంటే మా అందరి సహాయ సహకారాలు పూర్తిగా అవసరమని మనవిచేశాడు.

సినిమాల ప్రమాణం పడిపోకుండా చూడవలసిన బాధ్యత సినిమాప్రేక్షక సంఘాల మీద వుంది. అనగా మామీద వున్నదన్న మాట.

తర్వాత “...పురప్రముఖులందరూ సమావేశమై సినిమా ప్రేక్షకసంఘాన్ని యేర్పాటు చేసుకున్నారనీ, ‘దానికి ఫలాని ఫలానివారు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు వగైరాలుగా యేకగ్రీవంగా యెన్నికైనారనీ’ ఒక ప్రకటన తయారుచేసి ప్రముఖ సినిమా పత్రికకి పంపటానికి కూడా నిశ్చయించుకున్నాం.

వేణు అందరికంటే ఉత్సాహంగా వున్నాడు. సినిమాల ప్రమాణం తగ్గకుండా వుండాలంటే యిటువంటి సంఘాలకు యెంతేనా అవసరం వుందన్నాడు. అఖిల భారత సినిమా ప్రేక్షకసంఘం, దానికి అనుబంధంగా ప్రాంతీయ ప్రేక్షకసంఘాలు ప్రాంతీయ ప్రేక్షకసంఘాల ఆజ్ఞాయిషీ క్రింద జిల్లా ప్రేక్షకసంఘాలు ఈవిధంగా యేర్పడటం తన చిరవాంఛ అనీ అటువంటి సంస్థలు దేశమంతటా యేర్పడేవరకు తను నిద్రాహారాలు కూడా మానేసి కృషి చేయగలనని వాగ్దానం చేసేడు.

“అయితే ఈ సంఘంవల్ల మనకి ప్రయోజన మేమిటి?” అన్నాను.

“ప్రత్యక్షంగా మనకేమీ లాభం లేకపోతే ఈ సంఘాన్ని రద్దుచేయవలసిందే”— తను అధ్యక్షుడు కాకపోయినందుకు లోపల్లోపల కుళ్లుతున్న రాజు అన్నాడు తీక్షణంగా.

“మనం లాభంలేని పని యెప్పుడూ తలపెట్టం. మనమందరం డబ్బు తగలేసి సినిమాలు చూస్తున్నాం. సినిమాలు అధోగతికి పోకుండా జాగ్రత్త పడవలసిన బాధ్యత మనమీద వుంది. మనం తలుచుకుంటే అదేమంత కష్టమైనపని కాదు. నిర్మాతలు, దర్శకులు, నటులు

# ★ సినిమా ప్రేక్షక సంఘం ★

నటీమణులు అందరూ మనమూలంగానే బ్రతుకుతున్నారు. వాళ్ళ అదృష్టాలన్నీ మనచేతిలో వున్నాయి. ఈసంగతి వాళ్లు గ్రహిస్తున్నట్లు లేదు. ప్రేక్షకులమైన మనమందరం ఒకమాటమీద నిలబడ్డామా, విశాటికైనా యెటువంటి నిర్మాతైనా, ఎటువంటి నటుడైనా, యెటువంటి నటీమణైనా మనదగ్గరకువచ్చి ఎదురుగుండా నిలబడవలసిందే. ఇంతకంటె మన కింకేం లాభం కావాలి?" అని ఒక సుదీర్ఘమైన ఉపన్యాసం యిచ్చేశాడు రెడ్డి.

"నిజమే" అనిపించింది మాకు. ఆక్షణంలోనే ఎవరో అందమైన తారామణివచ్చి మాముందు నిలబడినట్టే సంతోషించేశాం.

వేణుకి మా అందరికంటే కొంచెం లోకజ్ఞానం హెచ్చు.

"ఏడ్చినట్టేవుంది మీలాభం" అన్నాడు.

"ఏమీ" అన్నాం గట్టిగా; దగ్గరకు వచ్చిన తార దూరమైపోయినట్టు బాధపడుతూ.

"మీ ఆలోచనలకి ఎక్కడా తాడూ బొంగరం లేదు నేను చెప్పబోయే లాభం అదికాదు. మనం యింతవరకూ డబ్బు తగలేసి సినిమాలు చూస్తున్నాం. ఇకముందు తగలేయకుండా చూడాలి. అంతేకాకుండా మనవూళ్లోవున్న సినిమాహాలుకి పూర్తిగా మరమ్మత్తు జరిగేటట్లు చూడాలి. రేపు నేనొకతమాషా చేస్తాను. సరిగా మధ్యాహ్నం రెండుగంటలకి హాలుదగ్గిరకి మీరందరూ రండి!" అన్నాడు. నమస్తేలతో ఆరోజు కార్యక్రమం పూర్తి అయింది.

* * *

మర్నాడు మధ్యాహ్నం సరిగా రెండు గంటలకు సినిమాహాలు కెదురుగా చింతచెట్టుక్రిందవున్న రాతిబండమీద సభ్యులమందరం సమావేశమైనాం. వేణు చేసే తమాషా యేమిటో దానివల్ల మాకు కలిగే లాభమేమిటో తెలుసుకోవాలనే ఆతురత మా అందరిలోనూ వుంది. ఇంకొక అరగంటలో మ్యాటినీ ప్రారంభిస్తారు.

"ఏ ప్రేక్షకులవద్దనుంచి అయితే ఈ హాలు యజమానులు లక్షలకు లక్షలు సంపాదిస్తున్నారో, ఆ ప్రేక్షకుల ప్రతినిధులం మనం. కాబట్టి హాలు యజమాని మనకు ఉచితంగా హాల్లోకి ప్రవేశం యిచ్చి తీరాలి" అన్నాడు వేణు.

"తప్పకుండా యివ్వవలసిందే." అన్నాడు మూర్తి.

"ఆ విషయం ఖచ్చితం [illegible] తెల్సు కుందాం రండి హాలు ప్రొప్రైటరు దగ్గరకు పోదాం" అన్నాడు వేణు.

హాలుబయట గేటుకీపరు నిలబడి వున్నాడు.

"హాలు యజమాని యెక్కడ?" అన్నాడు వేణు.

"యెందుకు?"

"పనివుంది."

"యేంపని?"

"చాల ముఖ్యమైన పని. లోపలికి పోనీయకపోతే మీ హాలుకి తీవ్రమైన నష్టం వచ్చేస్తుంది. జాగ్రత."

"యజమాని యింటిదగ్గర వుండవచ్చు. మేనేజరు మాత్రం వున్నాడు. బుకింగుగదికి ప్రక్క గదిలో వుంటాడు. కావలిస్తే ఆయనతో వెళ్ళి మాట్లాడండి" అన్నాడు గేటుకీపరు.

"ఈమాత్రం దానికి ప్రాణం పోయినట్టు మాట్లాడుతున్నాడు" అన్నాడు మూర్తి నెమ్మదిగా.

"మన మెవరమో వీడికింకా తెలియ లేదులే. మేనేజరుతో చెప్పేమంటే వీడి రోగం నిముషంలో కుదురుతుంది" అన్నాడు రామకృష్ణ యింకా నెమ్మదిగా.

సమాజమంతా కట్టకట్టుకొని మేనేజరు దగ్గరకు వెళ్లేం.

పెద్ద పెద్ద బుగ్గమీసాలు, గిరజాలజుట్టూ, కళ్ళద్దాలు పెట్టుకొని పెద్ద వస్తాదులాగ ఛాతీ విరుచుకొని కుర్చీమీద కూర్చొని వున్నాడు మేనేజరు. మమ్మల్ని చూసి—

"ఎవరు మీరు?" అన్నాడు.

"నేను సినిమా ప్రేక్షక సంఘానికి అధ్యక్షుణ్ణి" అన్నాడు వేణు.

"ఓహో! అల్లాగా?!.....అటువంటి సంఘం ఈ వూళ్లో వున్నట్టు నే నింత వరకూ వినలేదే!"

"మీరు వినివుండకపోవచ్చును. కాని అటువంటి సంఘం ఒకటి వుంది. కాదంటే రాబోయే సినిమా పత్రికలో మీకు దాఖలా చూపించగలం."

"కావచ్చు. అయితే యేమంటావ్?"

"ఈ రోజుల్లో మంచి చిత్రాలు రాక పోవటంవల్ల హాలు యజమానులకు నష్టాలు వస్తున్నాయి అని విన్నాం..." అంటూ యేదో యేదో చెప్పబోయేడు వేణు.

"వట్టి అబద్ధం. మాకు లాభాలే వస్తున్నాయి. యెవళ్లో కిట్టనివాళ్లు మీకామాట చెప్పివుంటారు." అన్నాడు మేనేజరు.

"అయినా వాళ్లే నష్టాలసంగతి వీడికెందుకూ, యేవో ప్రగల్భాలు అడగక?" అనుకున్నాం మనసులో.

"నేను మీసంగతి కాదు సార్ చెప్తుంట! సామాన్యంగా థియేటర్లకి నష్టాలు వస్తున్నాయని విన్నాం. కారణమేమంటే నిర్మాతలు మంచి చిత్రాలు తీయకుండా తుక్కు చిత్రాలు తీసి హాలుయజమానుల్ని మోసంచేస్తున్నారు. మంచి చిత్రాలు తయారుచేయటమే మానుకున్నారు సార్—బొత్తిగా!"

"ఆ సంగతేదో వాళ్ళే చూసుకుంటారు. వాళ్లు చిత్రాలు తీయటం నీకోసము, నా కోసమూ కాదు;—వాళ్ల లాభాలకోసం వాళ్ళ పేరుప్రతిష్ఠలకోసం. అందుచేత మంచి చిత్రాలు తీయాల్సిన అవసరాన్ని గూర్చి మనమేమీ వాళ్లకు చెప్పనక్కర్లేదు. వాళ్లకే తెలుసు."

"మీరు చెప్పేది అక్షరాలా నిజం. వాళ్లకు కావలసింది వాళ్లలాభం. అంతే కాని ప్రేక్షకుల క్షేమంకాదు. 'అందుచేత ప్రేక్షకుల మందరం సినిమాకళను ఉద్ధరించి చిత్రాలస్థాయి పెరిగేటట్లు చూడవలసివుంది. మంచి చిత్రాలతోపాటు మీకు కూడా లాభాలు పెరుగుతాయి. ఈ సదుద్దేశ్యంతోనే మేమొక సంఘాన్ని స్థాపించేము."

"మేనేజరు యేమీ మాట్లాడలేదు.

"మేము మాకు తోచినవిధంగా ఈ సినిమాకళకు సేవచేద్దా మనుకుంటున్నాం. కళాసేవ చేయటమంటే సామాన్యమైన విషయం కాదు. దానికి మీ సహకారం కూడా మాకు చాలా అవసరం!" అన్నాడు వేణు.

"నా సహకారమా! నాదగ్గర డబ్బు దస్కం యేమీ లేదు" అన్నాడు మీసాల మేనేజరు మొరటుగా.

"మాకు కావలసింది అది కాదు సార్. చిత్రాలు మంచివిగా వుంటే మీకు లాభాలు బాగా వస్తాయి. ఆ మాట నేను వేరే చెప్పక్కర్లేదు. చిత్రాలు బాగుండాలంటే మా బోటి సినిమా ప్రేక్షకసంఘ ప్రతినిధులు ప్రతి చిత్రాన్ని విధిగా చూసి, అందులో వుండే బాగోగులను తక్షణం నిర్మాతలకు, దర్శకులకు తెలియజేస్తూ వుండాలి. అటువంటి లోట్లు ఇంకముందు వారెప్పుడూ చేయకుండా చూడాలి. ప్రజలందరికీ చిత్రాలలోని బాగోగులు నచ్చచెప్పాలి" అన్నాడు వేణు.

"భేష్. బాగానే వుంది. తమరని అభ్యంతర పెట్టే వాళ్లెవరు? ప్రతి చిత్రం తప్పకుండా మీరు చూడవచ్చు. తలకు పద్నాలుగు అణాలు మాత్రమే టిక్కట్టు" అన్నాడు మేనేజరు తాపీగా.

మాకు తల తిరిగినంత పనైంది. చాలా

అసాధ్యుడులాగవున్నాడు యీ మేనేజరు.

కాని వేణు మాత్రం తన వాదాన్ని సాక్షీగా సాగిస్తూనే వున్నాడు. "మీరు చెప్పింది కూడా సబబే. అయితే మాది కొత్తగా యేర్పాటైన సంఘం. దానికి యింకా ఒక పునాది యేర్పాటు కాలేదు. ఫండ్సు చాలా తక్కువగా వున్నాయి. ఈ పరిస్థితులలో మా సంఘం ప్రతి సినిమాకు పధ్నాలుగు అణాలు ఖర్చుపెట్టే స్థితిలో లేదు. ఇటువంటి సమయంలో మీరు ఉదారంగా మా సంస్థకి ఫ్రీప్యాసులు యిస్తే ఆర్థికంగా నిలబడగలదు. కళాసేవ చేసే భాగ్యం మాతోబాటు మీకు కూడా దక్కుతుంది."

"మీఅందరికీ ఫ్రీప్యాసులా? నేనేమన్నా పిచ్చివాణ్ణి అనుకున్నారా యేం?" అన్నాడు మేనేజరు ఆశ్చర్యంగా.

"అందరికీ కాకపోయినా..." అంటూ యేమిటో చెప్పబోయేడు వేణు.

"అధ్యక్షుడనే పేరుతో అన్యాయంగా వీడొక్కడూ ఉచితప్రవేశం కొట్టేస్తాడేమోనని మా అందరిలోను అలజడిపుట్టింది. రాజు వెంటనే అందుకుని ఆ ప్రమాదాన్ని తప్పించేడు.

"ఆ - అందరికీ యివ్వవలసిందే. మేమందరంకూడా ఆ సంఘం తాలూకు కార్యనిర్వాహకవర్గసభ్యులం. "మాఅందరికీకూడా సమానమైనహక్కులు, అధికారాలు, బాధ్యతలు వున్నాయి" అన్నాడు.

"యేమీ లాభంలేదు; పొమ్మ"న్నాడు మీసాలాయన.

"అయితే సినిమాకళ అంతా నశించి పోవలసిందేనా!" అన్నాడు రెడ్డి.

"నశించిపోయినా యిష్టమేకాని మీకు మాత్రం ఫ్రీపాసులు యివ్వటం అసంభవం" అన్నాడు మేనేజరు.

"మేము యింతవరకూ చెప్పవలసిన విధంగా చెప్పేం. మాసంస్థకి ఫ్రీప్యాసులు యివ్వకపోతే దానివల్ల వచ్చే ఫలితాలకు మీరే బాధ్యులు కావలసి వుంటుంది" అన్నాడు రాజు.

"మీయిష్టం వచ్చినట్లు చేయండి. మీరు మాహాలుకి రాకపోయినంతమాత్రంలో మాకు పోయే దేమీలేదు" అన్నాడు మేనేజరు.

"మేమంటే యేమిటో అనుకుంటున్నారు. మేము ఈవూళ్ళోవున్న ప్రేక్షకులందరిచేత ఏకగ్రీవంగా యెన్నుకోబడిన ప్రతినిధులం. వారందరికి మాలో పూర్తిగా నమ్మకం వుంది. అంటే మేమేది చెబితే అది వాళ్లు తప్పకుండా చేస్తారన్నమాట. మేము తలుచుకుంటే మీ హాలుకి ఒక్కణ్ణి. కూడా రాకుండా చేయగలం." అన్నాడు రెడ్డి.

"ఇప్పటికేనా మించిపోయిందేమీ లేదు. మేము చెప్పింది కొంచెం సావధానంగా ఆలోచించుకోండి" అన్నాడు వేణు.

"ఏమీ ఆలోచించ నక్కర్లేదు. అడ్డమైన ప్రతివాడికీ ఫ్రీప్యాసులు యివ్వటమే మా పని అనుకున్నారా? పనీపాటూ లేని ప్రతి ఐదుగురూ కలసి ఒక్కొక్క సంఘం యేర్పాటుచేసి ఫ్రీపాసు అడగటం మొదలు పెడితే మా పనైనట్టే." అన్నాడు మేనేజరు.

"మీ కటువంటి సందేహం అక్కర్లేదు. మా సంఘానికి పోటీగా యింకోటి రావటానికి వీల్లేదు." అన్నాడు వేణు.

"తమరంతా యిక దయచేయవచ్చు" అన్నాడు మేనేజరు.

"మమ్మల్ని కాదని మీరీ హాలుని ఎల్లాగ నడపగలరో చూస్తాం" అన్నాడు రెడ్డి.

"అల్లాగా! యేం చేస్తారేం?" అన్నాడు మేనేజరు వికటంగా.

"ఏదేనా చేయగలం. వచ్చే సినిమా పత్రికలో మీ హాలుని పట్టుకొని యేకిపారేస్తాం" రాజు అన్నాడు.

"మీది వట్టి డబ్బాహాలని వ్రాస్తాం" అన్నాడు రెడ్డి.

"టిక్కట్లు చింపకుండా మళ్ళీ అమ్ముకుంటున్నారు అని ప్రకటిస్తాం" అన్నాడు మూర్తి.

"హాలు పడిపోయే పరిస్థితిలో వుందని పచారం చేస్తాం" అన్నాడు రామకృష్ణ.

"అసలు పడిపోయిందనే చెప్పేస్తాం" అన్నాను నేను.

"మేనేజరు ఆడవాళ్ళ గేటుదగ్గిర చేరి అఘాయిత్యాలు చేస్తున్నాడని మర్యాదగల స్త్రీలెవరూ రాకూడని ఈ వూరంతా ప్రచారం చేస్తాం" అన్నాడు వేణు.

"మీ హాలులో చీమలు దోమలు జాస్తిగా వున్నాయనీ, కుర్చీలనిండా నల్లులేవనీ పేపర్లలో వ్రాస్తాం."

"మీ హాలుకి అన్నీ తుక్కుచిత్రాలే వస్తాయి"

"మాటలు సరిగా వినపడవు"

"బొమ్మలు బొత్తిగా కనపడవు."

ఈవిధంగా అందరమూ తలో మాటా, టకటకా అనేశాం. మేనేజరు చీమకుట్టి నంతైనా చలించలేదు. మా మాటలన్నీ నవ్వుతూ విన్నాడు; ఇదంతా వినోదం క్రింద జమకట్టినట్టున్నాడు.

"మీ రనవలసినవన్నీ అయిపోయాయా! ఇక అవతలికి నడవండి! లేకపోతే గెంటిస్తాను!" అన్నాడు మీసాలు దువ్వుతూ.

పరిస్థితి చేయిజారిపోయిందని తెలిసిపోయింది. హాలు మేనేజరు నయానికి భయానికి కూడా లొంగలేదు. వట్టి మూర్ఖుడు. వాడికి కళంటే యేమిటో ఏం తెలుసు!

"అయినా వీడితో మాట్లాడటమేమిటి? అసలు యజమాని వుండగా? తప్పంతా మనదే." అనుకుని నెమ్మదిగా బయటకు వచ్చేసేం.

"డామిట్ ! కథ అడ్డంగా తిరిగింది." అన్నాడు రెడ్డి.

"మన కథ యెప్పుడైనా సాఫీగా నడిచి ఏడిసిందా యేమిటి? మీరందరూ కలిసి తెగేవరకు లాగేరు" అన్నాడు వేణు.

"ఆమాత్రం మాకు తెలియకపోలేదు. జాగ్రత్తగా వేరువాడి అధ్యక్షుడనే పేరుతో నువ్వొక్కడివీ ఫ్రీపాసు కొట్టేద్దామనుకున్నావు!" అన్నాడు రాజు.

"అయిందేదో ఐపోయింది. ఇక ముందు సంగతేమిటట?" అన్నాను

"వేణునే అడగండి. 'ఏదో గమ్మత్తు చేస్తాను. రేపు సరిగా రెండు గంటలికి రమ్మ'న్నాడు. గొందిలో తల దాచుకుంటూ వచ్చేం" అన్నాడు రె[illegible]

"శుభ్రంగా ఇంటికి వెళ్ళండి" అన్నాడు వేణు.

"మేనేజరుగాడితో అంతటైన చివాట్లు వేయించేవు ఇందుకేనా యేమిటి మమ్మల్ని రమ్మంటా?" అన్నాడు రాజు.

"నా అభిప్రాయం అల్లాగ వుంటే నేనేమి చేయను?" అన్నాడు వేణు.

"ఇటువంటి వట్టి పనులేవో చే[illegible]తావు. నువ్వు అధ్యక్షుడుగా పనికిరావని నేను మొదట్లోనే చెప్పేను" అన్నాడు రా[illegible]

"పోనీ, నిన్ను అధ్యక్షుడిగా యెన్నుకున్నాం కదా - కనీసం కాఫీయేనా పోయిస్తావా? ఈ యింటిలో గంపెడాశ పెట్టుకుని వచ్చేం" అన్నాడు రామకృష్ణ.

"నన్ను ఇప్పుడు ఊడ్చి తన్నినా దమ్మిడీ రాలదు. కావాలంటే తక్షణం అధ్యక్షపదవికి రాజీనామా యిస్తాను. కాని కాఫీ మాత్రం పోయించలేను" అన్నాడు వేణు.

"అంతేనా. అఖిల భారత ప్రేక్షక సంఘాలనీ, ప్రాణాలు తెగించైనా సరే కళాసేవ చేయాలనీ యేవేవో పెద్దకబుర్లు చెప్పేవు?" అన్నాడు మూర్తి.

"అల్లాగైతే నేనో చక్కటి ఉపాయం చెబుతాను వినండి. నిన్న సమావేశమైన సంఘం యావత్తు ఇక్కడే వుంది. మనం యిప్పుడే యిక్కడే కాఫీహోటలు కొత్తాదారుల సంఘం ఒకటి యేర్పాటుచేద్దాం. కేఫ్‌కి వెళ్ళి కాఫీ ఉచితంగా ఈ సంఘానికి పోస్తాడేమో కనుక్కుందాం. పదండి" అన్నాను.

అందరూ నవ్వేరు. ఆరోజుతో మా సంఘానికి ఆయుర్దాయం తీరింది. ★